

## నాణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి

శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

2లో




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 03-1-2026 | పేజీలు : 10







2లో

# యూరియా నిల్వలపై నిరంతర పర్యవేక్షణ

## ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

జిల్లాలో యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఆయిల్ ఫామ్ సాగులో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలమైన వాతావరణం కలిగి ఉందని పేర్కొన్నారు .



### ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

## అభ్యంతరాలు/క్లేయిమ్స్ కు ఈనెల 5వ తేదీ తుది గడువు

సంగారెడ్డి, జనవరి 02 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి గురువారం రాత్రి పట్టణ పరిధిలోని 38 వార్డులకు సంబంధించిన డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితాను మున్సిపల్ సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఇట్టి జాబితాను మున్సిపల్ కార్యాలయం లోనూ , సంబంధిత పోలింగ్ కేంద్రాల నోటీస్ బోర్డ్ లపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సాధారణ ప్రజలు, నమోదైన ఓటర్లు తమ పేర్లు, చిరునామాలు, తదితర వివరాలను ఓటరు జాబితాలో పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు, క్లెయిమ్స్,సూచనలు ఉన్నట్లయితే ఈనెల 5వ తేదీ లోపు తమ ఫిర్యాదులను సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.నిబంధనల ప్రకారం నిర్దేశించిన గడువులోపు దాఖలు చేయాల్సిందిగా కమిషనర్ కోరారు. ఓటర్ల తుది జాబితా ఈ నెల 10వ తేదీన ప్రకటించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటి లోని 38 వార్డులలో మొత్తం 83,948 మంది ఓటర్లు ఉన్నారని,అందులో 41,719 మంది పురుషులు, 42,221 మంది మహిళలు, 8 మంది ఇతరులు ఉన్నారని కమిషనర్ తెలిపారు.



2లో

## అధికారులు పట్టించుకోకపోతే

# హైడ్రాకు ఫిర్యాదు చేస్తాం ..?

అధికారులు హెచ్చరికలను పట్టించుకొని

పరిశ్రమ మరోసారి ఆందోళన....

అధికారుల వినతి పత్రం ఇచ్చిన గ్రామస్థులు...

# నాణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

విద్యలో రాష్ట్రంలోనే మెదక్ జిల్లాను మొదటి స్థానంలో ఉండాలి

శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

11 కోట్లతో నూతన డైట్ కళాశాల భవనానికి భూమి పూజ



**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 02 :** మెదక్ జిల్లా హవేల్ ఘనపూర్ మండలంలోని డైట్ కళాశాల వద్ద నూతన డైట్ కళాశాల భవనానికి హాస్టల్ మెస్ లకు స్థానిక ఎమ్మెల్యే మైన%శీ%పల్లి రోహిత్ రావు ,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావులు భూమి పూజ చేశారు. మెదక్ ఎంపీ మాధవని రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో నాణ్యమైన ఉపాధ్యాయులను తయారుచేసి సమాజానికి అందించాలన్నారు. ఉపాధ్యాయ వ ృత్తి పవిత్రమైనదని, ఉపాధ్యాయ వ ృత్తి వల్ల సమాజాన్ని మార్చే శక్తి ఉంటుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి కల్లా నూతన భవన నిర్మాణం జరిగి తరగతులు మొదలు కావాలని తెలిపారు.

ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ లో మాట్లాడు తూ మెదక్ జిల్లా లో 11 కోట్ల రూపాయల తో నూతన డైట్ కళాశాల భవనానికి భూమి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాను విద్యలో మొదటి స్థానంలో ఉంచుతామన్నారు. చదువుకోవడం వల్లనే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని, చదువుకోవ డం వల్ల మానవ వికాస జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డైట్ కళాశాల ఉపాధ్యాయలను తయారు చేసే కారా?నా కావాలన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి నూతన భవనాన్ని అందించే ప్రణాళికలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి. డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాధా కిషన్, హవేలీ ఘన్పూర్ సర్పంచ్. సాయిలు, సంబంధిత ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నమ్మకానికి మారుపేరు కగ్టి నాగూర్( కె )గ్రామ ప్రజల నీటి దాహం తీరుస్తా గ్రామ సర్వముఖ అభివృద్ధి కోసం కృషి చేయాలి మచ్చేందర్

నారాయణఖేడ్ జనవరి 2 (ప్రజా జ్యోతి)
మీ గెలుపు గ్రామ సర్వముఖ అభివ ృద్ధి కోసం బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతాని నూతనంగా గెలిచిన సర్పంచులు క ృషి చేయాలని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు గ్టుపు మచ్చేందర్ శుక్రవారం తెలిపారు. నాగూర్ (కే) గ్రామంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను ఘనంగ సన్మానించారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం నాగూర్ (కే) గ్రామంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నర్సమ్మ విజయం సాధించిన సందర్భంగా, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించరు. గ్రామంలో తన స్వంత వ్యయంతో ఒక బోర్‌వెల్ ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అనంతరం బోర్‌వెల్ వేయనున్న స్థలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివ ృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంగ్టి మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం,మాజీ అధ్యక్షులు విశ్వనాథ్, దామరగిద్ద మాజీ ఎంపిటిసి సాయిలు,సంగెం సర్పంచ్ ధర్మ నాయక్,క ృషా?పూర్ మాజీ సర్పంచ్ క ృషా?రెడ్డి,మార్డి మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, దామరగిద్ద మాజీ సర్పంచ్ శంకర్ సాగర్,నాగూర్ (కే) మాజీ సర్పంచ్ ఈరప్ప, చిమల్పాడు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు పటేల్,మార్డి మాజీ అధ్యక్షులు చెన్నారెడ్డి,మార్డి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు,యువ నాయకులు చందు,సునీల్,బి ఆర్ ఎస్ యువ నాయకులు మల్లేష్,మచేందర్,విజయ్ కుమార్, నర్సప్ప,మనోహర్,గణపతి రావ్,బాబు,దశరథ్, తుకారాం, పండరి,ధనరాజ్,మారుతి, శివకుమార్,దేశాయ్ విజయ్ కుమార్,సంతోష్,ప్రకాష్, శివప్ప,అనిల్,తులసిరామ్, కాశీనాథ్, వైజినాథ్,సందీప్, దత్తు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా నిల్వలపై నిరంతర పర్యవేక్షణ

**సంగారెడ్డి ,జనవరి 02 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-2025-26 సంవత్సరానికి గాను జిల్లాకు 3,750 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా నిర?యించగా, ఇప్పటివరకు 1225 ఎకరాల్లో సాగు పూర్తయిందన్నారు. మిగిలిన లక్ష్యాన్ని సాధించేందుకు రైతులను మరింతగా ప్రోత్సహించాలని మండల వ్యవసాయాధికారులకు ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు రైతులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు . మండలాల వారీగా గోద్రెజ్ అగ్రోవేట్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి, సకాలంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో యూరియా సమ ృద్ధిగా ఉందని, ప్రస్తుతం ఎలాంటి కొరత లేదని తెలిపారు. యూరియా అమ్మకపు కేంద్రాలను మరింత పెంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రద్దీ లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా స్టాక్ అయిపోక ముందే , ముందస్తుగా ఇండెంట్ పెట్టి సరఫరా తెప్పించుకోవాలన్నారు. మండలాల వారీగా గోద్రెజ్ అగ్రోవేట్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి, సకాలంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో యూరియా సమ ృద్ధిగా ఉందని, ప్రస్తుతం ఎలాంటి కొరత లేదని తెలిపారు. యూరియా అమ్మకపు కేంద్రాలను మరింత పెంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రద్దీ లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా స్టాక్ అయిపోక ముందే , ముందస్తుగా ఇండెంట్ పెట్టి సరఫరా తెప్పించుకోవాలన్నారు. పీఏసీఎస్‌తో పాటు ప్రైవేట్ షాపుల్లో కూడా యూరియా కొనుగోలు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విక్రయ కేంద్రాల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రికార్డులను తప్పనిసరిగా పరిశీలించాలని, ప్రతిరోజూ క్లోజింగ్ బ్యాలెన్స్ వివరాలు సమర్పించాలనిమండల వ్యవసాయాధికారులను ఆదేశించారు. రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని సూచించారు. ముందుగా వచ్చిన యూరియా స్టాక్‌ను పారదర్శకంగా రైతులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు, గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ జనరల్ మేనేజర్ స్వీటీ తో పాటు ఉద్యానవన శాఖ, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు పట్టించుకోకపోతే హైడ్రాకు ఫిర్యాదు చేస్తాం ..?

**మనోహరాబాద్, జనవరి 02 ( ప్రజా జ్యోతి )** మండలంలోని ముప్పిరెడ్డిపల్లి,గ్రామ చెరువు కబ్జాకు గురై వారం రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిర్లక్షం వహించడంపై గ్రామస్థులు శుక్రవారం మరోసారి ఆందోళనకు దిగారు. పరిశ్రమ యజమానులతో గ్రామ చెరువు ఎలా కబ్జా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పరిశ్రమ సిబ్బందితో వాగ్విధానికి దిగారు. ఎఫ్టీలో లో గేటు పెట్టీ రైతులు పాడి పశువులకు మత్స్యకారులకు ఇబ్బందికి గురి చేస్తున్న పరిశ్రమపై మండిపడ్డారు. పరిశ్రమ యజమానులతో వాగ్విధానికి దిగి ఆందోళన చేపట్టారు.

విషయం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు డీఈ శ్రీకాంత్ యజమానితో ఫోన్ లో మాట్లాడి మీకు ఎటువంటి అనుమతులు లేవు గ్రామానికి సంబధించిన చెరువులోకి వెళ్లకుండా గేట్ ఏర్పాటు చేసే అధికారం లేదని హెచ్చరించారు. పరిశ్రమ దగ్గరికి చేరుకున్న ఏఈ విజయ్ ఆర్ఐ దీక్షిత్ గేట్ తీసేయాలని పరిశ్రమ వారికి సూచించారు. వెంటనే గేటు ను తొలగించాలని హెచ్చరించారు.

**అధికారులను గ్రామస్తులను పట్టుకొని పరిశ్రమ యాజమాన్యం...**

అధికారులు నోటీసులు ఇచ్చిన గ్రామస్థులు రైతులు వచ్చి ఆందోళన చేసిన మా ఇష్టనూసారంగ వ్యవహరిస్తాం మేము చెరువుకు అడ్డుగా వేసిన గేట్ ను తియ్యఅంటూ పరిశ్రమ సిబ్బంది ప్రవర్తన పట్ల గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. డీఈ శ్రీకాంత్ ఫోన్ లో వారిని హెచ్చరించడంతో శనివారం ఉదయం తీసేస్తామని పరిశ్రమ వారు అనడంతో గ్రామస్థులు అక్కడి నుండి వెళ్లిపోయారు. అనంతరం గ్రామ చెరువును రక్షించాలని స్థానిక ఎమ్మార్వో ఆంజనేయులు కి వినతి పత్రం అందజేశారు. సర్పంచి రాజనర్సింహ వార్డు సభ్యులు సాదు సత్యనారాయణ,గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## మొగుడంపల్లి మండలంలో పాఠశాలల జిల్లా పరిశీలన బృందం ఆకస్మిక తనిఖీ.

జహీరాబాద్, జనవరి 02( ప్రజా జ్యోతి న్యూస్ )ప్రాథమిక పాఠశాల ధనశ్రీ మరియు గడి ప్రాథమిక పాఠశాల ధనశ్రీ పాఠశాలలో ఈ రోజు శుక్రవారం జిల్లా పరిశీలన బృందం జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, యం,డి వాహబొద్దీన్, నిమ్మల కిష్టయ్య, పాఠశాలలకు అకస్మాత్తుగా వెళ్లి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన%శీ%, టాయిలెట్స్ ,పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి నమోదు, తరగతి టీ ఎల్ ఎమ్. ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి, విద్యార్థులకు సామర్థ్యాల ఆధారంగా బోధించి, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది.
వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మోహన్, మనిషా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



## స్థిత ప్రజ్ఞుడు బాల్ రెడ్డి

### పదవి విరమణ సహజం సేవలు శాశ్వతం వీడ్కోలులో సన్మానించిన తపస్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ

కొల్చారం (ప్రజాజ్యోతి ) జనవరి 02: పదవి విరమణ సహజం తను చేసిన సేవలు శాశ్వతంగా నిలచి పోతాయని విధి నిర్వహణలో బాల్ రెడ్డి తనకు తనే సాటి అని తపస్ కొల్చారం మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణ స్పష్టం చేశారు.ప్రాథమిక పాఠశాల ఏటిగడ్డ మందాపూర్ ఉపాధ్యాయుడు బాల్ రెడ్డి నీ పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించిన తపస్ (టీపీయుఎస్) కొల్చారం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయ ణ మాట్లాడుతూ స్థిత ప్రజ్ఞులని సమయ పాలన పాటించేవారని అతను చేసిన సేవలను గుర్తించి గౌరవించారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మెదక్ జిల్లా తపస్(టీపీయు ఎస్) ఉపాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి కుల్చారం మండల విద్యాధికారి ఉమారాణి మరియు రంగంపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయు లు ఉపేందర్ రెడ్డి, ఏనగండ్ల ప్రధాన ఉపాధ్యా యురాలు అంబికా సోని, రంగంపేట హై స్కూల్ ఉపాధ్యా యుడు నరేష్ చారి పాల్గొని బాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.

# హాస్టల్ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న తహసీల్దార్

### అన్నంలో పురుగుల మందు పెట్టి చంపుతా వార్డెన్ మాట

### ఎక్కువగా మాట్లాడితే బిల్డింగ్ పై నుండి పడేస్తా వార్డెన్

### విద్యార్థులపై వార్డెన్ నిర్లక్ష్యం ఉంది

### కనీస హాజరు కూడా పాటించడం లేదు. అహంకార ధోరణిగా ఉంది

### ఏ సమస్య ఉన్న మేము మీ ముందుంటాం ఎమ్మార్వో కిరణ్ కుమార్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావ్



**సిర్గాపూర్ జనవరి 02(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని కద్లూల్ రోడ్డు వెళ్లే దారిలో షెడ్యూల్ కులాల హాస్టల్ లో విధులు నిర్వర్తించే వార్డెన్ కిషన్ పిల్లలకు మద్యం సేవించడమే కాకుండా విద్యార్థుల పట్ల దురుసుగా, ఇష్టానుసారంగా మాట్లాడడం, నీరు, విద్యుత్ లేక పోవడంతో విద్యార్థులు గురువారం రాత్రి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక తహసీల్దార్ కిరణ్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు హాస్టల్ చేరుకున్నారు. ఆ సమయంలో వార్డెన్ ఉండడంతో తహసీల్దార్ విద్యార్థుల సమస్య, జరిగిన విషయంపై విద్యార్థులకు అడగడంతో విద్యార్థులు ఈ వార్డెన్ మాకు వద్దు అంటూ మొర పెట్టుకున్నారు. విద్యార్థులు అధికారులతో మాట్లాడుతూ... వార్డెన్ కిషన్ నాయక్ మాకు ఇష్టానుసారంగా, తమ పట్ల దురుసుగా అమర్యాదతో ఇష్టం వచ్చిన రీతిలో బూతులు తిట్టడం, తమ కుటుంబాన్ని తిట్టడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువగా మాట్లాడితే బిల్డింగ్ పై నుండి తోసి వేస్తానని లేదంటే అన్నంలో విశపదార్థం, క్రిమి కీటుక పదార్థాలు ఎలుకల మందు పెట్టి చంపేస్తానని బెదిరిస్తున్నాడని తెలిపారు. విద్యార్థులకు అందవలసిన కాస్మోటిక్స్ చార్జీలు, కోడి గుడ్లు పెట్టకపోవడం, అన్నంలో పురుగులు ఉండడం, పైనుండి ఏమి వచ్చిన అవి మాకు ఇవ్వకుండానే అమ్ముకుంటున్నాడని ఆగ్రహించారు. తమకు ఇబ్బంది భరించలేక రోడ్డుపైకి వచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిరణ్ మాట్లాడుతూ...వార్డెన్ కిషన్ నాయక్ నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు ఉందని ఇక్కడ అపరిశుభ్రత ఉండడంతో వార్డెన్ కిషన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే సరైన మెనూ లేకపోవడం. అటెండెన్స్ కూడా రోజు వేయక పోవడం ఇంటర్ నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్ పై చర్యలు తప్పకుండ ఉంటాయని అన్నారు. హాస్టల్లో ఉండవలసిన కనీస వసతులు విద్యార్థులకు లేకపోవడం, ఆయన ఒంటెత్తు పోకడలతో అహంకార ధోరణితో వ్యవహరిస్తున్నాడని మా దృష్టికి వచ్చిన దానికి ఈరోజు పూర్తి నిర్ధారణ అయ్యిందని తెలిపారు. హాస్టల్లో వార్డెన్, వాచ్మెన్లు, సిబ్బంది, ఉన్న సరిగా పని చేయటం లేదని కొందరు విద్యార్థులు తెలిపిన విషయాన్ని వివరించారు. ఇక నుంచి విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది వచ్చిన తమకు నేరుగా సమస్య వివరించాల్సిందిగా ఎమ్మార్వో కోరారు. విద్యార్థుల సమస్యలతో నిర్లక్ష్యం వహించిన వార్డెన్ పై అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని నేను చింతిస్తున్నానని వార్డెన్ ఇలా వవారించడం సిగ్గుచేటని అన్నారు. తాము కొత్తగా గెలిచిన సర్పంచ్ కాబట్టి విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్న విద్యార్థులు గ్రామ ప్రతినిధిగా నేను మీ విద్యార్థులకు తోడుగా ఉంటానని తెలిపారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని విద్యార్థులు ఎవరు కూడా అధైర్య పడద్దని భరోసా నిచ్చారు. భయ పడకుండా ఇంకేమైనా సమస్యలు ఉంటే తెలుపాలని విద్యార్థులను కోరారు. తహసీల్దార్ తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మదన్, స్థానిక ఎస్ఐ మహేష్, ఉప సర్పంచ్ బిక్షపతి యాదవ్, గ్రామ పెద్దలు, యువ నాయకులు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి పాఠశాల ఆయా మృతి పట్ల నివాళులు

### శ్యామల కుటుంబ సభ్యులను పరామర్శించిన సీడీపీఓ చంద్రకళ



**కొండాపూర్ ప్రజా జ్యోతి**
మండల పరిధిలోని గంగారం గ్రామంలోని అంగన్వాడి సెంటర్ -1లో పనిచేస్తున్న ఆయా శ్యామల అనారోగ్య కారణంగా మృతి చెందడం అత్యంత విషాదకరమని తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న అంగన్వాడి శాఖకు చెందిన సీడీపీఓ చంద్రకళ మేడం, సూపర్వైజర్ విమల మేడం, గ్రామానికి వచ్చి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
అనంతరం సీడీపీఓ చంద్రకళ మాట్లాడుతూ..శ్యామల అంగన్వాడి సేవల్లో నిబద్ధతతో పనిచేశారని, ఆమె సేవలు మరువలేనివని పేర్కొన్నారు. కుటుంబానికి శాఖ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మృతురాలికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ అధ్యక్షురాలు, అంగన్వాడీ టీచర్ యేసుమణి, గ్రామ సర్పంచ్ సరిత అశోక్, అంగన్వాడి టీచర్లు గాల్యమా, సుజాత, వార్డ్ నెంబర్ రాజు, అనిల్ కుమార్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోపాల్, గ్రామస్తులు నాసీర్,మంజుల, బాబూరావు తదితరులు ఉన్నారు.



## సికింద్రాబాద్-వెల్దుర్తి బస్సు ప్రారంభించాలి

## మేడ్చల్ డిపో మేనేజర్‌కు వినతి

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 02:** సికింద్రాబాద్ నుంచి వెల్దుర్తి వరకు నేరుగా బస్సు సర్వీస్ ప్రారంభించాలని కోరుతూ మేడ్చల్ బస్సు డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. వెల్దుర్తి బస్సు రాకపోవడం వల్ల ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.గ్రామాల నుంచి సిటీకి లేదా ఆస్పత్రులకు వెళ్లాలంటే సరైన బస్సు సదుపాయం లేక ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి సికింద్రాబాద్%--%వెల్దుర్తి బస్సు సర్వీస్‌ను త్వరలో మంజూరు చేయాలని డిపో మేనేజర్‌ను కోరారు.

ఈ కార్యక్రమంలో కొంతనపల్లి సర్పంచ్ చింతల విజయ వెంకట్రాంరెడ్డి,పాంబండ సర్పంచ్ నాయిని సమత వేణుగోపాల్ రెడ్డి,భీమ్లా తాండ సర్పంచ్ కేతావత్ లక్ష్మీ దుర్గ నాయక్‌లతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శివ్వంపేట గ్రామసభలో కీలక తీర్మానాలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 02:** మేజర్ గ్రామపంచాయతీ శివ్వంపేటలో పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ అధ్యక్షతన,గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం మొదటి సమావేశం (గ్రామసభ) నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామ పాలకవర్గం సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొని గ్రామాభివ ృద్ధి పనులపై విస్త ృతంగా చర్చించారు. అనంతరం పలు ముఖ్యమైన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. గ్రామంలో చెత్త సేకరణకు స్థలం కేటాయింపు, పల్లె దావాఖాన అభివ ృద్ధి, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం, మహిళా భవన నిర్మాణం, గ్రామంలో బెల్ట్ షాపుల రద్దు వంటి అంశాలపై గ్రామసభలో తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, వార్డు సభ్యులు మీయ్యడి ముత్యాలు, ఇసారపు ప్రభావతి,పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, కోవూరి యాదగిరి,దేవన బోయిన బాలమణి,కోళ్ల కిషన్, కమలయ్యగారి మల్లేశ్వరి,కొడకంచి స్వాతి,రెడ్డిపల్లి స్వరూప,పెద్ద కోళ్ల విక్రమ్ పాల్గొన్నారు.అలాగే వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్,లక్ష్మీ నరసయ్య,మాజీ ఉప సర్పంచ్ బిసుకుంది అంజయ్య, ఈసారపు రాజు,అరుణ్,దానబోయిన క ృష?,సద్దాం,గ్రామ యువకులు

# బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యం

### ప్రజల్లోకి వేగంగా విస్తరిస్తున్న రాజ్యాధికార పార్టీ

### 100 రోజుల్లోనే బలమైన పునాది

### ఉమ్మడి మెదక్‌లో ప్రజల మద్దతు పెరుగుతోంది

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్



జహీరాబాద్, డిసెంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల్లో వేగంగా ఆదరణ పొందుతూ బడుగు, బలహీన వర్గాల ఆశలకు ప్రతీకగా నిలుస్తోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ జ్యోతి పండాల్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పి.నర్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీ స్థాపించి కేవలం 100 రోజులు పూర్తై నప్పటికీ ఉమ్మడి మెదక్ జిల్లాలోనే సుమారు ఆరు మంది సర్పంచులు, పలువురు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు గెలుపొందడం పార్టీపై ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇది ప్రజల్లో మార్పు కోరుకుంటున్న రాజకీయ చైతన్యాన్ని స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలలో, ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో అన్ని స్థానాల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపనున్నట్లు ప్రకటించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తా మని ఆమె స్పష్టం చేశారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో నిజమైన ప్రాతినిధ్యం, అధికారంలో భాగ స్వామ్యం కల్పించడమే తీన్మార్ మల్లన్న లక్ష్యమని జ్యోతి పండాల్ తెలిపారు. సామాజిక వర్గాలకు రాజ్యాధికారం సాధించాలన్న ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇచ్చి అండగా నిలవాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శాదుల్ల, యువజన విభాగం అధ్యక్షులు జలగ అశోక్, ఆకుల అనిల్, మరికంటి శ్రీనివాస్, అజీజ్ పాషా, మల్కి సంపత్ కుమార్, పరశురాం, మహిళా అధ్యక్షురాలు శ్వేత, రేణుకతో పాటు రాజు, పోచయ్య, రాములు, కిషన్, వెంకటేష్, సురేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధమే హత్యకు కారణం

## తిమ్మాపూర్ హత్య కేసు ఛేదించిన శివ్వంపేట పోలీసులు



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 02: వివాహేతర సంబంధమే హత్యకు కారణం,తిమ్మాపూర్ హత్య కేసు ఛేదించిన శివ్వంపేట పోలీసులతో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ,,శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసు వివరాలను వెల్లడించారు. తేదీ 23.12.2025 నాడు శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని నేరెళ్ల కుంటలో బుల్లెబోయిన స్వామి (వయస్సు: 35 సంవత్సరాలు) మ ృతదేహం లభించిందని ఫిర్యాదు రావడంతో,శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా అన్ని కోణాల్లో విచారణ చేపట్టగా,02.01.2026 నాడు మ ృతుడి భార్య బుల్లెబోయిన మౌనిక (వయస్సు: 28 సంవత్సరాలు)ను అనుమానంతో విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. మౌనికకు వీరప్పగారి సంపత్ (వయస్సు: 23 సంవత్సరాలు) తో పరిచయం ఏర్పడి అది వివాహేతర సంబంధంగా మారిందని,ఈ విషయం భర్తకు తెలిసి తరచూ గొడవలు జరిగేవని విచారణలో వెల్లడైంది.భర్త అడ్డు తొలగించాలని భావించిన మౌనిక,సంపత్‌తో కలిసి హత్యకు పథకం వేసినట్లు ఒప్పుకుంది. తేదీ 22.12.2025 రాత్రి స్వామి మద్యం సేవించి నిద్రలో ఉండగా,మౌనిక తన భర్త కాళ్లు పట్టుకోగా,సంపత్ చేతులతో గొంతు నులిమి,ముఖాన్ని మూసివేసి ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. హత్య అనంతరం మ ృతదేహాన్ని,మ ృతుడు ఉపయోగించిన సెల్‌ఫోన్‌ను తిమ్మాపూర్ గ్రామ శివారులోని నేరెళ్ల కుంటలో పడేసినట్లు తెలిపారు.అలాగే హత్యకు ఉపయోగించిన మెత్త, ప్లాస్టిక్ డబ్బాను సంచిలో వేసి డంప్ యార్డ్ వద్ద కాల్చివేసినట్లు నేర ఒప్పుకోలు చేశారు. ఈ కేసులో మౌనిక వద్ద నుంచి: స్మార్ట్ ఫోన్‌సంపత్ వద్ద నుంచి: స్మార్ట్ ఫోన్, ప్లాటినా బైక్ లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసును తూప్రాన్ సీఐ రంగక ృష? పర్యవేక్షణలో,శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి,వారి సిబ్బంది సమర ్థవంతంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.కేసును అతి త్వరగా ఛేదించినందుకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్,సీఐ రంగక ృష?, ఎస్సై మధుకర్ రెడ్డి,అలాగే కానిస్టేబుళ్లు మహేందర్ ను అభినందించారు.



# రహదారి భద్రతే లక్ష్యం

**విద్యార్థులు, వాహనదారుల్లో విస్తృత అవగాహన**

**రహదారి భద్రత మాసోత్సవం రెండో రోజు కార్యక్రమాలు విజయవంతం**

**సంగారెడ్డి, జనవరి 02 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా రెండవ రోజైన శు క్రవారం జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో విస్త ృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, రహదారి నిబంధనలు, ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందరరేగా సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియో గించడం, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనం నడుపుతూ మొబైల్ వినియోగం చేయరాదని వంటి ముఖ్య అంశాలపై విద్యార్థులకు వివరించారు. వట్టిపల్లి మండలం మర్వెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్, నిర్జిప్ల ప్రాథమిక పాఠశాలలో ఏఎంవీఐలు గౌతమ్ రాజ్, వెంకటేశు లు విద్యార్థులు, ఉపాధ్యాయులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. కంది మండలం చేర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఎంవీఐ శ్రీనికిత, కొర్పోల్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్, సుల్తాన్‌పూర్ హై స్కూల్‌లలో ఏఎంవీఐ చందన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

అదేవిధంగా జోగిపేటలోని మైనార్టీ బాలికల మరియు బాలుర పాఠశాలలలో ఏఎంవీఐ శిరీష, సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో ఎఎంవిఐ స్రవంతి రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదాశివపేట మండల కేంద్రంలో జిల్లా రవాణా అధికారి అరుణ, ఎంవిఐ మహేష్ కుమార్ వాహన దారులకు సీట్ బెల్ట్ వినియోగం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఈ సందరరేగా వారు తెలిపారు.

రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, చిన్న వయసు నుంచే అవగాహన కల్పించడం ద్వారా సురక్షిత సమాజాన్ని నిర్మించవచ్చని అధికారులు పేర్కొన్నారు.




# చైన మాంజా నిషేధం ఎవరైనా విక్రాయిస్తే కఠిన చర్యలే... ఎస్ఐ మహేష్

**డేంజర్ చైనా మాంజా ప్రాణాలు తీస్తున్నాయి జాగ్రత్త...!**

**చైనా దారం కనిపిస్తే పోలీసులకు చెప్పండి**




సిర్గాపూర్ జనవరి 02(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్ఐ మహేష్ స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...సిర్గాపూర్ మండల కేంద్రంలో, మండల పరిధిలో సంక్రాంత్రి సందర్భంగా కిరాణా షాపుల్లో, కానీ ఇతర షాపుల్లో గాని బ్యాన్ చేసినా చైనా మాంజా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని శు క్రవారం హెచ్చరించారు. ఒక వేళ కాదని ఎక్కడి కక్కడ గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. చైన మాంజాలు వాహనదారుల ప్రాణాలు తీస్తున్నాయి..వాహన దారులకు కొంతుకు తగిలి గొంతు కోసుకున్న సంఘటన చాలా ఉన్నాయని, ఇలాంటి ప్రమాదాలు తెలంగాణలో తరచూ సంభవిస్తున్నా.. అమ్మకాలు మాత్రం ఆగడం లేదని బ్యాన్ చేసినా చైనా మాంజా అమ్మకాలు ఆగడం లేదు.. ఎక్కడికక్కడ గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు జరుగుతూ.. వాహనదారుల ప్రాణాలు తీస్తున్నాయి.. తాజాగా ఇలాంటి ప్రమాదాలు తెలంగాణలో తరచూ సంభవిస్తున్నా.. అమ్మకాలు మాత్రం ఆగడం లేదు.. చైనా మంజా వల్ల వాహనదారుల గొంతు కట్ అయిన ఘటనలు గత సంవత్సరంలో దిల్‌సూఖ్‌నగర్ నుండి సరూర్‌నగర్ వైపు బైక్‌పై వెళ్తున్న అశోక్ అనే యువకుడికి శివగంగా థియేటర్ వద్ద చైనా మంజా గొంతుకు తగిలింది. దీంతో గొంతు లోతుగా కోసుకుపోయి అశోక్ అక్కడికక్కడే కుప్పకూలి మ ృతి చెందడని, పక్షుల రెక్కలకు మాంజా చుట్టుకొని రెక్కలు కట్ ఐ ప్రాణ నష్టం సంబవించే అవకాశం ఉంది కాబట్టి చైన మాంజా ఎవరైనా ఇమ్మిన విక్రయించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ మహేష్ తెలిపారు.

# ఇసుక దళారులకు ప్రభుత్వం చెక్

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**ప్రజలకు సరసమైన ధరలకు ఇసుకను అందుబాటులో**

**సాండ్ బజార్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,**

**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 02 : అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం, సరసమైన ధరలకు ఇసుక అందించడం, మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.** శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో మెదక్ నియోజక వర్గానికి సంబంధించిన సాండ్ బజార్ ను మెదక్ మార్కెట్ కమిటీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు.మెదక్ సాండ్ బజార్ ఏర్పాటుపై ప్రభుత్వానికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.ఈ సందరరేగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరం అయ్యే ఇసుక సమస్య తీరినట్లేనన్నారు. టన్ను ఇసుక 12వందలు చెల్లించాలని, ఇసుక కావాల్సిన వారు 155242కి టోల్ ఫ్రీ నెంబర్ కి సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అతి త్వరలో కమర్షియల్ ప్రైవేటు గవర్నమెంట్ పనులకు ఇసుక తీసుకోవచ్చు అన్నారు ఇసుక అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు, ఈరోజు ఇందిరమ్మండ్ల కోసం ఈ సాండ్ బజార్లో 1100 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, తెలిపారు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కోసం టన్ను దర 1200 రూపాయలు చొప్పున నాలుగు టన్నులు ట్రాక్టర్లకు ఇస్తామన్నారు ఇసుక అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు మెట్రిక్ టన్ను1600 రూపాయలతో ప్రభుత్వ పనుల కోసం వెబ్సైట్లో అందుబాటులోకి తెస్తామన్నారు లబ్ధిదారులు బ్లాకులో 2000 రూపాయలు కొంటున్న ఇసుక సాండ్ బజార్లో కేవలం1200 రూపాయలకు మెట్రిక్ టన్ను దొరుకుతుందన్నారు ప్రతి ఒక్కరూ



టీజీ సాండ్ వెబ్సైట్లో బుక్ చేసుకోవాలన్నారు .

లక్ష రూపాయలు చేసే ఇసుక కేవలం 50 వేల రూపాయలకే సాండ్ బజార్లో దొరుకుతుంద ని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఏ.డి మైన్స్ సంజయ్ కుమార్, పిడి హౌసింగ్ మాణిక్యం తాసిల్దార్ లక్ష్మణ బాబు, మైనింగ్ ప్రాజెక్టు ఆఫీసర్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# హాస్టల్ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న తహసీల్దార్

**అన్నంలో పురుగుల మందు పెట్టి చంపుతా వార్డెన్ మాట**

**ఎక్కువగా మాట్లాడితే బిల్డింగ్ పై నుండి పడేస్తా వార్డెన్ లి విద్యార్థులపై వార్డెన్ నిర్లక్ష్యం ఉంది**

**కనీస హాజరు కూడా పాటించడం లేదు. అహంకార ధోరణిగా ఉంది**

**ఏ సమస్య ఉన్న మేము మీ ముందుంటాం ఎమ్మార్వో కిరణ్ కుమార్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావ్**





**సిర్గాపూర్ జనవరి 02(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని కద్పుల్ రోడ్డు వెళ్లే దారిలో షెడ్యూల్ కులాల హాస్టల్ లో విధులు నిర్వర్తించే వార్డెన్ కిషన్ పిల్లలకు మద్యం సేవించడమే కాకుండా విద్యార్థుల పట్ల దురుసుగా, ఇష్టానుసారంగా మాట్లాడడం, నీరు, విద్యుత్ లేక పోవడంతో విద్యార్థులు గురువారం రాత్రి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక తహసీల్దార్ కిరణ్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు హాస్టల్ చేరుకున్నారు. ఆ సమయంలో వార్డెన్ ఉండడంతో తహసీల్దార్ విద్యార్థుల సమస్య, జరిగిన విషయంపై విద్యార్థులకు అడగడంతో విద్యార్థులు ఈ వార్డెన్ మాకు వద్దు అంటూ మోర పెట్టుకున్నారు. విద్యార్థులు అధికారులతో మాట్లాడుతూ... వార్డెన్ కిషన్ నాయక్ మాకు ఇష్టనుసారంగా, తమ పట్ల దురుసుగా అమర్యాదతో ఇష్టం వచ్చిన రీతిలో బూతులు తిట్టడం, తమ కుటుంబాన్ని తిట్టడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువగా మాట్లాడితే బిల్డింగ్ పై నుండి తోసి వేస్తానని లేదంటే అన్నంలో విశాపదార్థం, క్రిమి కీటుక పదార్థాలు ఎలుకల మందు పెట్టి చంపేస్తానని బెదిరిస్తున్నాడని తెలిపారు. విద్యార్థులకు అందవలసిన కాస్మొటిక్స్ చార్జీలు, కోడి గుడ్లు పెట్టకపోవడం, అన్నంలో పురుగులు ఉండడం, పైనుండి ఏమి వచ్చిన అవి మాకు ఇవ్వకుండానే అమ్ముకుంటున్నాడని ఆగ్రహించా రు. తమకు ఇబ్బంది భరించలేక రోడ్డుపైకి వచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిరణ్ మాట్లాడుతూ...వార్డెన్ కిషన్ నాయక్ నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్టు ఉందని ఇక్కడ అపరిశుభ్రత ఉండడంతో వార్డెన్ కిషన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే సరైన మెనూ లేకపోవడం. అటెండెన్స్ కూడా రోజు వేయక పోవడం ఇంటర్ నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్ పై చర్యలు తప్పకుండ ఉంటాయని అన్నారు. హాస్టల్లో ఉండవలసిన కనీస వసతులు విద్యార్థులకు లేకపోవడం, ఆయన ఒంటెత్తు పోకడలతో అహంకార ధోరణితో వ్యవహరిస్తు న్నాడని మా ద ృష్టికి వచ్చిన దానికి ఈరోజు పూర్తి నిర్ధారణ అయ్యిందని తెలిపారు. హాస్టల్లో వార్డెన్, వాచ్మెన్లు, సిబ్బంది, ఉన్న సరిగా పని చేయటం లేదని కొందరు విద్యార్థులు తెలిపిన విషయాన్ని వివరించారు. ఇక నుంచి విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది వచ్చిన తమకు నేరుగా సమస్య వివరించాల్సిందిగా ఎమ్మార్వో కోరారు. విద్యార్థుల సమస్యలతో నిర్లక్ష్యం వహించిన వార్డెన్ పై అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని నేను చింతిస్తున్నానని వార్డెన్ ఇలా వవారించడం సిగ్గుచేటని అన్నారు. తాము కొత్తగా గెలిచిన సర్పంచ్ కాబట్టి విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్న విద్యార్థులు గ్రామ ప్రతినిధిగా నేను మీ విద్యార్థులకు తోడుగా ఉంటానని తెలిపారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించేలా క ృషి చేస్తానని విద్యార్థులు ఎవరు కూడా అధైర్య పడద్దని భరోసా నిచ్చారు. భయ పడకుండా ఇంకేమైనా సమస్యలు ఉంటే తెలుపాలని విద్యార్థులను కోరారు. తహసీల్దార్ తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మదన్, స్థానిక ఎస్ఐ మహేష్, ఉప సర్పంచ్ బిక్షపతి యాదవ్, గ్రామ పెద్దలు, యువ నాయకులు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## మొగుడంపల్లి మండలంలో పాఠశాలల .. జిల్లా పరిశీలన బృందం ఆకస్మిక తనిఖీ.



జహీరాబాద్, జనవరి 02( ప్రజా జ్యోతి న్యూస్ )ప్రాథమిక పాఠశాల ధనశ్రీ మరియు గడి ప్రాథమిక పాఠశాల ధనశ్రీ పాఠశాలలో ఈ రోజు శుక్రవారం జిల్లా పరిశీలన బ ృందం జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, యం,డి వాహాబోదీన్, నిమ్మల కిష్టయ్య, పాఠశాలలకు అకస్మాత్తుగా వెళ్లి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన%శీ%, టాయిలెట్స్ ,పాఠశాల అభివ ృద్ధి, విద్యార్థుల ప్రగతి నమోదు, తరగతి టీ ఎల్ ఎమ్. ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించి, విద్యార్థులకు సామర్థ్యల ఆధారంగా బోధించి, విద్యార్థుల అభివ ృద్ధికి క ృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది.
వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మోహన్, మనిషా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.